# గుండెగొంతులో

"నాన్నా! టెలిగ్రాం వచ్చింది' అని కేకేసి వీధిలోనికి పారిపోయింది సంధ్య

దినపత్రిక చూస్తున్న ప్రభాకరం లేచి పోస్ట్‌మన్ యిచ్చిన స్లిప్ మీద సంతకం చేసి టెలిగ్రాం అందుకున్నాడు

జ్యోతి సకమ్డ్ టు బర్న్స్ స్టార్ట్ యిమ్మీడియట్లీ' అని ఉండందులో ఏభయి ఏళ్ళ ప్రభాకరం చిగురు టాకులా కంపించాడు కాసేపట్లో ఆ యిల్లంతా దుఃఖసాగరంలో మునిగి పోయింది ప్రభాకరం భార్య లక్ష్మీబాయి సంగతి యిహ చెప్పనలవి కాదు శోకదేవతలా నెత్తీ నోరూ బాదుకుంటూ విలపిస్తూనే ఉంది

త్రాష్టుడు నా కన్న తల్లిని పొట్టన పెట్టుకున్నాడు వీడ్ని నిలువెల్లా పాతరెయ్య అంటూ అల్లుడిని శాపనార్థాలు పెడుతూ రాగాలు తీయసాగింది

డబ్బు డబ్బంటూ పీల్చి ఎప్పు చేసాడు దాన్ని మనకున్న కాస్తంతా దౌర్జన్యంగా పడేసు కున్నాడు ఇంకా దాహం తీరలేదు దుష్టుడిక రక్తం మరగిన ఏశాచి ఆ యిడియట్‌ని నరిక పోగు లెయ్యందే నేన్నిద్రపోను అంటూ ఆవేశంతో ఊగి పోయాడు ప్రబాకరం

హడావుడిగా ఓ సూట్‌కేస్‌లో కొన్ని బట్టలు అవీ పడేసుకుని భార్యతో హైదరాబాద్ బయల్దేరాడు ప్రబాకరం ప్రబాకరం పొంగి పొరలుతోన్న దుఃఖాన్ని అతి కష్టం మీద కంట్రోల్ చేసుకుంటున్నాడు ఒక ప్రక్క ఎకదారగా విలపిస్తున్న బార్యను ఓదార్చుతూ, మరో వైపుకు మొహం చాటేసుకుని తనూ కండువాతో కంటి తడి తుడుచు కుంటున్నాడు మాటిమాటికీ

ఎలా అయితేనేం చివరికి పట్నంలో అల్లుడుంటున్న కాలని చేరుకో గలిగాడు ఇంట్లోని కడుగు పెడుతూ ఆశ్చర్య పోయాడు ప్రబాకరం

ఏడుపులు మొరలతో గందర గోళంగా ఉంటుందనుకున్న యిల్లు ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉంది

ప్రయాణం కులాసాగా సాగిందా వదినె గారూ?' అంటూ నిమ్మకు నీరెత్తినట్లు కుశల ప్రశ్నలు

**కోరుకొండ వెంకటేశ్వరరావు**



వేస్తు_న్న వియ్యపురాలిని చూసి చిర్రెత్తు_కొచ్చింది ప్రభాకరానికి.

"మా జ్యోతి ఎక్కడ?" ఒళ్లంతా కందిస్తు_ండగా రౌద్రంగా అడిగాడు. మావగారిని ప్రక్క గదిలోనికి తీసుకెళ్లాడు మోహన్.

గది మధ్యలో చాప మీద పరుండ బెట్టారు జ్యోతి మృతదేహాన్ని. రూపురేఖలు ఏమాత్రం పోల్చుకో లేనంతగా కాలిపోయి ఉంది శరీరం. ఒళ్లంతా బొబ్బలెక్కి వికృతంగా కనిపిస్తో_న్న ఆ శవాన్ని చూడగానే ఒళ్ళు జలదరించింది ప్రభాకరానికి.

సన్నగా, నాజూగ్గా మిలమిల మెరిసే తన కుమార్తె కమిలిన శరీరంపై అసహ్యకరమైన మచ్చలతో....

తన గుండెలను ఎవరో యినుప పిడికిలితో పిండేస్తు_న్న భావన ఒళ్లంతా ప్రాకగా విలవిల లాడాడు ప్రభాకరం.

"అమ్మా! జ్యోతీ!! ఏ గతి పట్టిందమ్మా చివరికి నీకు. ఆఖరి చూపులైనా నోచుకోలేక పోయామమ్మా తల్లీ. ఏం పాపం చేసామనమ్మా దేవుడు మాకీ శిక్ష విధించాడు తల్లీ." శవం ప్రక్కగా కుప్పలా కూలిపోయి రోదించ సాగింది లక్ష్మీబాయి.

ప్రభాకరం కళ్లలో గిర్రున నీళ్ళు తిరిగాయి. దుఃఖం ఒక్కసారిగా పెల్లుబికింది. చిన్న పిల్లాడి మాదిరి విలపించ సాగాడు.

"మమ్మలినందరినీ అన్యాయం చేసి వెళ్లిపోయావా తల్లీ!" అంటూ జ్యోతి మృతదేహాన్ని ఆవేశంతో అటూ, యిటూ ఊపేస్తూ_ంది లక్ష్మీబాయి.

అమె ఆ శరీరాన్నలా కదులుస్తు_ంటే ఒక్కసారిగా వ్యాపించిన దుర్గంధపు వాసనను భరించలేనట్లుగా మెల్లగా అక్కణ్నుంచి జారుకో బోయాడు మోహన్.

ఆడపిల్ల వాళ్లమని యిన్నాళ్లూ అల్లుడి అగడాలన్నీ సహించాడు ప్రభాకరం.

ఆ సహనానికి పరాకాష్ట కళ్లెదురుగా కనిపిస్తో_న్న దారుణ హత్యాకాండ!

అల్లారు ముద్దుగా పెంచి పెద్ద చేసిన కూతురిని అగ్నికాహుతి చేసాడు త్రాష్టుడు. పైగా గ్యాస్ లీకేజీ వల్ల చనిపోయిందని నంగి మాటలు చెబుతున్నాడు స్కౌండ్రల్!

ఒక్కసారిగా ఆవేశం కట్టలు త్రెంచుకుంది ప్రభాకరంలో...

అంతే!–

వెనుదిరిగి పోతున్న మోహన్‌ని ఒక్కడుగులో సమీపించాడు. అరక్షణంలో అతడి చేతులు మోహన్ మెడచుట్టూ బిగుసుకున్నాయ్. గిల గిల కొట్టుకున్నాడు మోహన్.

"క్షమించండి మావగారూ. ఇందులో నా తప్పేం లేదు, నన్ను నమ్మండి మావగారూ!" తన కాళ్ళు పట్టుకునేందుకై వంగే ప్రయత్నం చేస్తు_న్న అల్లుడిని ఏమాత్రం కదల నీయలేదు ప్రభాకరం.

"నన్ను చంపకండి మావగారూ.... ప్లీజ్" ప్రాధేయపడ సాగాడు. అది కొద్ది క్షణాలే.... కాసేపట్లో అతని ప్రాణం అనంత వాయువుల్లో కలిసి పోయింది.

ఊపిరాడక దైన్యంగా రోదిస్తూ_ చివరి శ్వాస పీల్చిన మోహన్ ప్రభాకరం కాళ్ల దగ్గర కుప్పలా కూలి పోయాడు.

ఎదురుగా జ్యోతి దేహాన్ని అణువణువూ తడుముతూ ఏకధారగా విలపిస్తూ_నే ఉంది లక్ష్మీబాయి.

దుర్గంధపు వాసన మరోసారి గుప్పుమంది గది నిండా.

"చావరా దరిద్రుడా, చావు" అంటూ అల్లుడిని ఫుట్‌బాల్‌లా తన్నాడు ప్రభాకరం.

కసి తీరలేనట్లుగా మళ్లా అతని దగ్గరికి వెళ్లి కాలితో వరసగా కుమ్మసాగాడు.

"ఆడ కూతురిని పొట్టన పెట్టుకుంటావురా డర్టీ రోగ్. కుక్కల కేస్తా_ను నీ శవాన్ని, చావరా నా కొడకా చావు."

మనసుకు కాస్త_ ఉపశమనం కలిగినా యింకా ఒళ్లంతా కంపిస్తూ_నే ఉంది ప్రభాకరానికి.

* * * * * * * *

"ఏవిటి నాన్నా! చావరా చావు అంటూ ఎవరినలా తిడుతున్నావు" అంటూ కుదిపి లేపింది సంధ్య.

"పట్టపగ లేవిటా కలవరింతలు, మీరూను. బారెడు ప్రొద్దెక్కాక లేచే ఆ పాడలవాటు మాత్రం మానుకోరు. అటు చూస్తే_ ముహూర్తం నెల రోజులైనా లేదాయె. కళ్యాణ మండపం బుక్ చెయ్యాలి. కార్డు లచ్చేయించాలి. అన్ని పనులు వాడొక్కడే ఏం చేయగలడని? లేచి త్వరగా తెమలండి" వంటింట్లోంచి అరచింది లక్ష్మీబాయి.

వేగంగా కొట్టుకుంటున్న గుండెల మీద చెయ్యి వేసుకున్నాడు ప్రభాకరం.

ఎదురుగా కాఫీ త్రాగుదామని కూర్చున్న సంధ్యను ఒక్కంగలో సమీపించి ఆమె చేతిలోని గ్లాసందుకుని రెండు గుక్కల్లో ఆ కాఫీ తాగేసాడు ప్రభాకరం– బ్రష్ చెయ్యకుండా ఏనాడూ పచ్చి నీళ్లయినా ముట్టని ప్రభాకరం!

బెడ్ కాఫీ తాగుతున్న ప్రభాకరాన్ని కిటికీ లోంచి చూసి ఫక్కున నవ్వింది తండ్రి కోసం కాఫీ కలుపుతున్న పెళ్లి కూతురు జ్యోతి!

●

## సితార్ రవిశంకర్



ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సితార్ విద్వాంసుడూ, పద్మభూషణ్ అవార్డు గ్రహీత అయిన పండిట్ రవిశంకర్ (69)కి, సంగీత విద్వాంసురాలు సుకన్యా రాజన్ (34)తో యిటీవల హైదరాబాద్ సమీపంలో వున్న బాలాజీ మందిర్‌లో హిందూ సాంప్రదాయ పద్ధతిలో వివాహం జరిగింది. వీరి వివాహానికి ఆయన సహకార వాద్యకారులు, బంధువులు, స్నేహితులు శిష్యులూ హాజరయ్యారు.



సితార్ సార్వభౌముడిగా పేరు గాంచిన పండిట్ రవిశంకర్ తన గురువుగారైన ఉస్తా_న్ అల్లా ఉద్దీన్ జాన్ సాహెబ్ కుమార్తె అన్నపూర్ణను ప్రథమ వివాహం చేసుకున్నారు. ఆమె కూడా గొప్ప గాయని.